# ఎస్జిటీ ఉద్యోగం సాధించిన రాజుకు గ్రామస్తుల సన్మానం



**రామాయంపేట,అక్టోబర్ 11 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని గోల్పర్తి గ్రామానికి చెందిన రొయ్యల రాజు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 2024 డిఎస్సి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఎస్జిటి ఉద్యోగం సాధించడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు.ఈ సందర్భంగా గోల్పర్తి గ్రామంలో గ్రామ పెద్దలు, యువకులు, శుక్రవారం గ్రామంలో అతనికి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి సన్మానించారు.రాజు తండ్రి చిన్నప్పుడే మరణించిన అతని తల్లి కాయ కష్టం చేసి సీతాఫలాలు అమ్మి, వ్యవసాయ కూలిగా ఎన్నో కష్టాలు పడుతూ అతన్ని పెంచి పెద్ద చేసి మంచి చదువు చదివించిందని తెలిపారు.అతడు తండ్రి లేని బాధను దృష్టిలో పెట్టుకొని కష్టపడుతూ అతడు కూడా కూలి పనులు చేస్తూ చదువుకున్నాడని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీలో కసితో చదివి ఉద్యోగం సాధించి గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చాడని పేర్కొన్నారు.అందుకు మా గ్రామం తరపున తాము సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు గ్రామస్థులు వెల్లడించారు.ఈ కార్యక్రమం లో రామయంపేట మాజీ ఉపసర్పంచ్ చంద్రపూర్ బాపురెడ్డి, కౌన్సిలర్ మల్యాల కిషన్,తోటవాలి యాదగిరి,ఎర్రం సత్యం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యులు డాక్టర్ అభిషేక్ మను సింఘ్వీకి ఘన సత్కారం.






**హాజరైన ఆల్ ఇండియా వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి కైలాష్ రామ్ చందర్ గుప్త..**

**మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు భాగ్యరాజ్**

**కొల్చారం,అక్టోబర్ 11(సూర్యరేఖ)** ఇటీవల రాజ్యసభ సభ్యులుగా నియమితులైన డాక్టర్ అభిషేక్ మను సింఘ్వీకి హైదరాబాదులోని హెూటల్ తాజ్ కృష్ణలో ఘనంగా అభినందన సభ జరిగింది.ఆల్ ఇండియా వైశ్య ఫెడరేషన్ చైర్మన్ డాక్టర్ గిరీష్ కుమార్ సంఘి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క,తెలంగాణ రాష్ట్రం నలువైపుల నుంచి ఆల్ ఇండియా వైశ్య ఫెడరేషన్ ప్రతినిధులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి కైలాస్ రామచందర్ గుప్త హాజరై సత్కరించారు. అదేవిధంగా మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు సర్పంచ్ బుడ్డ భాగ్యరాజ్,డాక్టర్ అప్సర్, దొంతి యాదగిరి, తాటి విశ్వనాథ్, బలరాంరెడ్డిలతో పాటు పలువురు హాజరయ్యారు.ఈ సంద ర్భంగా డాక్టర్ అభిషేక్ మను సింఘ్వీకి బొకే ఇచ్చి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం..



**నిజాంపేట,అక్టోబర్11(సూర్యరేఖ)**మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో గ్రామానికి చెందిన ఓడ్డే రాజయ్య (55)అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రామ తాజా మాజీ ఎంపీటీసీ నంద్యాల బాల్ రెడ్డి, శుక్రవారం కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో నాళం కిష్టా గౌడ్,రాగుల బాబు,బొమ్మన శ్రీనివాస్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ ఫ్ చెక్కు అందించిన.. మాజీ సర్పంచ్ మాధవి శ్రీశైలం



**కొల్చారం అక్టోబర్ 11(సూర్యరేఖ)** కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయిలి అశోక్ కి సిఎంఆర్ ఫ్ చెక్కు అందజేయడం జరిగింది.ఇందులో కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ శివప్పగారి మాధవి శ్రీశైలం,పార్టీ అధ్యక్షులు ఆయిలి రాములు,ఉపాధ్యక్షులు శ్రీనివాస్,మాజీ వార్డ్ సభ్యులు కవిత,యాదగిరి, ఆయిలి నవీన్,కొల్చారం మండలం ఎన్ఎస్ యుఐ ప్రెసిడెంట్ ఆయిలి నవీన్,బాయికాడి దుర్గేష్, ఆయిలి యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

## మహిషాసుర మర్దిని అవతారంలో దుర్గమ్మ..



**నిజాంపేట,అక్టోబర్11(సూర్యరేఖ)** మండల కేంద్రంలో శ్రీ దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన శ్రీ దుర్గా అమ్మవారు తొమ్మిదవ రోజు మహిషాసుర మర్దిని అవతారంలో దర్శనమిచ్చారు.గ్రామ పురోహితులు వేలేటి లక్ష్మణ శాస్త్రి ఆధ్వర్యంలో సాయంకాల పూజలో దంపతుల పూజ,కుమారి పూజ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అమ్మవారు ప్రత్యక్షమైనట్టుగా బ్రాహ్మణ చిన్నారి తల్లికి కుమారి పూజ కార్యక్రమం చేపట్టి బ్రాహ్మణ దంపతులకు సన్మానించుకోవడం జరుగుతుంద న్నారు.ఆ దుర్గమ్మ వారి కృపతో గ్రామస్తులందరూ అష్ట ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నా మన్నారు.ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, చంద్రకాంత్ గౌడ్,కర్ణాకర్, మౌవురంరాజు, వినయ్ గౌడ్, రంజిత్ గౌడ్,వెంకట్ రెడ్డి, లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి సేవలో సుభాష్ రెడ్డి.



**కామారెడ్డి,అక్టోబర్ 10(సూర్యరేఖ)** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కామారెడ్డి జిల్లా కామారెడ్డి నియోజకవర్గం బిబిపేట మండల్ జనగామలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి దేవి మండపంలో శుక్రవారం ప్రముఖ వ్యాపారవేత్త సంఘ సేవకుడు తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్న ప్రసాద వితరణలో పాల్గొన్నారు.దేవి నవరాత్రుల సందర్భంగా ఆయన సొంత డబ్బులతో జనగామలో అమ్మవారి మండపం భారీ సెట్టింగ్ వేసి ప్రతిరోజు అంగరంగ వైభవంగా అమ్మవారి ఉత్సవాలు నిర్వహించారు.అందులో భాగంగా శుక్రవారం హెూమం కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ. దేవి నవరాత్రులకు కామారెడ్డి నియోజకవర్గంలో ప్రత్యేక స్థానం ఉందన్నారు.చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దసరా పండుగను జరుపుకోవడం,అమ్మవారి ఉత్సవాలు నిర్వహించి భక్తి శ్రద్ధలతో ఒక్కరోజు ఒక్కో రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వడం ప్రత్యేకమని సుభాష్ రెడ్డి అన్నారు.అమ్మ ఆశీర్వాదంతో కామారెడ్డి జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు సుభాష్ రెడ్డి తెలిపారు.

## అంబేద్కర్ శివాజీ బ్యానర్లను ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి..




**రామాయంపేట,అక్టోబర్11(సూర్యరేఖ)** మెదక్ జిల్లా నార్సింగి మండలం వల్లూరు గ్రామంలో గ్రామ అంబేద్కర్ యువకులు, శివాజీ యువకులు కలిసి దసరా,దీపావళి శుభాకాంక్షలు తెలపడానికి బ్యానర్లను గాంధీ విగ్రహం,గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేశారు.గురువారం రాత్రి గుర్తుతెలియని కొంతమంది దుండగులు బ్యానర్లను చించి కింద పడేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గత నెల రోజుల నుండి గ్రామంలో చెరువుల చేపల పంచాయతీ జరుగుతుందన్నారు. ఎవరనేది అనుమానస్పదంగా ఉందన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత,చత్రపతి శివాజీ స్వాతంత్ర భారత కోసం పోరాడిన యోధుడు వీరి బ్యానర్ లను చించేసిన వారిని కఠినంగా శిక్షించాలని నినాదాలు చేసి డిమాండ్ చేశారు.గ్రామస్తులు స్థానిక పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వగా ఎస్సై అహ్మద్ తన సిబ్బందితో వెళ్లి పరిశీలించారు.ఈ విషయంపై ఎంతటి వారైనా పట్టుకొని వారికి తగిన శిక్ష వేస్తామని తెలిపారు.

## దసరా ఉత్సవాలకు ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్..



**రామయంపేట,అక్టోబర్ 11(సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని గోల్పర్తి గ్రామ సమీపంలో దసరా ఉత్సవాలకు ఏర్పాట్ల పనితీరును మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ శుక్రవారం మున్సిపల్ సిబ్బందితో అక్కడి వెళ్లి అయన పనులను పర్యవేక్షించారు.దసరా సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా అక్కడ ట్రాక్టర్లతో గడ్డిని చదును చేయించారు.అక్కడి పనుల గురించి మున్సిపల్ సిబ్బందిని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, గోల్పర్తి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి..




**రామయంపేట,అక్టోబర్ 11(సూర్యరేఖ)** విజయదశమి సందర్భంగా మెదక్ ప్రజలకు ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి దసరా శుభాకాంక్షలు తెలిపారు.చెడుపై మంచి,దుష్ట శక్తుల మీద దైవ శక్తులు సాధించిన విజయానికి గుర్తుగా దసరా పండుగ జరుపుకుంటున్నామని అన్నారు. చెడు ఎంత దుర్మార్గమైనదైనా,ఎంత శక్తిమంతమైనదైనా అంతిమ విజయం మంచినే వరిస్తుందని మహిషాసురుడిపై జగన్మాత సాధించిన విజయం ప్రపంచానికి చాటిందన్నారు.జగన్మాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖశాంతులతో,సిరి సంపదలతో తులతూగాలని,ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు వరించేలా దుర్గామాత దీవించాలని కోరుకున్నారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని,అన్నింటా విజయాలు సిద్ధించాలని కోరుకుంటూ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి. విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

## విజయానికి చిహ్నంగా దసరా..పండుగ శుభాకాంక్షలు తెలిపిన

**ఆందోల్ నియోజకవర్గం గొల్ల కురుమ అధ్యక్షులు రాజు కురమ**





**ఆందోల్,అక్టోబర్11(సూర్యరేఖ)** గొల్లకర్మలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలను అమలు చేసే విధంగా కృషి చేస్తానని ఆందోల్ నియోజకవర్గం కురుమ సంఘం అధ్యక్షులు రాజు కురుమ అన్నారు.దసరా పండుగ సందర్భంగా సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం,రాయికోడు మండలం ప్రజలకు కురుమ సంఘం అధ్యక్షులు రాజు ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ సాంస్కృతిక జీవన విధానంలో దసరాకు ప్రత్యేక స్థానం ఉన్నదని చెప్పారు.దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులతో పాడి పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆ దుర్గాదేవి కర్ణకటాక్షాలు,అలాగే బీరప్పస్వామి ఎల్లవేళలా ఆశీర్వాదం ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో రాయకోడు మండలం యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏ.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య


# విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో ముఖ్యం.




**ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

**తుర్కయంజాల్,అక్టోబర్11(సూర్యరేఖ)**విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరమని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని తోరూర్ లో నిర్వహించిన 53వ అంతరాష్ట్ర హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ విజేతలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గెలుపొందిన విద్యార్థులకు శుక్రవారం బహుమతులు అంద జేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో గత పాలకులు క్రీడలను నిర్లక్ష్యం చేశారని, అందువల్ల గ్రామీణ యువతీయువకులు ఆటలకు దూరమయ్యారని పేర్కొన్నారు.ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి పాలనలో క్రీడలకు ఆధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.నేటి సమాజం లో పిల్లలు కేవలం చదువుపై మాత్రమే దృష్టి సారిస్తున్నారని,దానివల్ల మానసిక ప్రశాంతత ఉండడం లేదన్నా రు.ఆటలతో శారీరక దృఢత్వం,మానసిక ఉల్లాసం కలుగు తుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా మైదానాల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్లు చెప్పారు.విద్యార్థులకు చదువు విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం చూస్తుందన్నారు. కేసీఆర్ హాయాంలో ఎల్బీనగర్ ఇండోర్ స్టేడియం భ్రష్టు పట్టిపోయిందన్నారు.కేవలం శుభకార్యాలకే ఆది వినియోగిస్తున్నారని ఆరోపించారు.ఈ స్టేడియాన్ని మల్లి వాడుకలోకి తెచ్చే విదంగా చూస్తామని చెప్పారు.స్టేడియం మరమ్మత్తు నిమిత్తం ప్రభుత్వం రూ.50 కోట్లు మంజూరు చేసిందన్నారు.తొర్రూర్లో క్రీడా మైదానం ఏర్పాటుకు స్థలం చూడాలని మళ్లీ వచ్చే సంవత్సరం వరకే తొర్రూర్ లో గ్రౌండ్ ఏర్పాటు చేస్తామని అధికారులను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశించారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర రోడ్ల కార్పోరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో నైపుణ్యాన్ని చాటు కోవాలని వారు అన్నారు. గెలుపొందిన క్రీడలకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,మల్ రెడ్డి రాంరెడ్డి బహుమతులు అందజేశారు. విద్యార్థుల్లో దాగివున్న టాలెంటును వెలికి తీసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి,రామ్మోహన్ గౌడ్, కౌన్సిలర్ నక్క శివలింగం గౌడ్, రంగారెడ్డి జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సోలిపురం వెంటరామిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్,వంగేటి గోపాల్ రెడ్డి,డి. రాజుగుప్తా,శ్రీపాల్ రెడ్డి,గ్రామ యువకులు,టోర్న మెంట్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## దుర్గామాత మలదారులకు అన్నదానం...



**నిజాంపేట,అక్టోబర్11(సూర్యరేఖ)** మండల కేంద్రంలో దేవి శరన్నవరాత్రులో భాగంగా శుక్రవారం దుర్గామాత మాలదారణ స్వాములకు బజారుస్వామిగౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాదాన్ని అందించారు.అన్నదాన ప్రసాదాన్ని అందించిన బజారు స్వామిగౌడ్ కుటుంబానికి ఆ దుర్గమ్మ వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అన్నదాత సుఖీభవని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో దుర్గామాత స్వాములుజాల రవి,మాసులనవీన్,పల్లె ప్రశాంత్,దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,కోశాధికారి చంద్రకాంత్ గౌడ్,వెంకట్ రెడ్డి,రంజిత్ గౌడ్,శ్రీకాంత్ గౌడ్,మహేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## నూతన సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు..



**ఇబ్రహీంపట్నం,అక్టోబర్ 11(సూర్యరేఖ)** మంచాల మండలం పోలీస్ స్టేషన్ నూతన సీఐగా బాధ్యత స్వీకరించిన శుక్రవారం కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలసి శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు కావాలి బుగ్గ రాములు ముదిరాజ్,జిల్లా నాయకులు వెదిరె వెంకట రమణారెడ్డి,సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్,లాలయ్య, సతీష్ ,కొంకణి మురళి,మాజీ ఉపసర్పంచ్ కొట్టం సత్యం యాదవ్,గోపాల్ ముదిరాజ్,భద్రయ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత మండపాలకు విరాళాన్ని అందించిన తాజా మాజీ ఎంపిటిసి బాల్ రెడ్డి



**నిజాంపేట,అక్టోబర్11(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో 5 మండ పాలలో కొలువు దీరిన దుర్గామాతలకు రూ. 15 వేలను గ్రామ తాజా మాజీ ఎంపీటీసీ నంద్యాల బాల్ రెడ్డి గ్రామ యువకులు దుర్గా మాత స్వాములకు అందజేయడం జరిగింది. ఆ దుర్గమ్మ వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కిష్టాగౌడ్, గ్రామ అధ్యక్షులురాగుల బాబు,ఆకుల మహిపాల్,బొమ్మెన శ్రీనివాస్, ఆకుల రాజు,సంగెపు స్వామి,గణేష్,జీవన్,మురళి,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు..

**డాక్టర్ ఆర్.జగదీశ్వర్,మదన్ మోహన్ మ్యాన్షన్**



**రాజేంద్రనగర్,అక్టోబర్ 11** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని సామ భూపాలరెడ్డి గార్డెన్ ఫంక్షన్ హాల్,ఎస్ పిఆర్ గార్డెన్ నుంచి దాదాపుగా 4 సంవత్సరాల నుంచి డ్రైనేజ్ సమస్య తీవ్రంగా ఉందని డాక్టర్ ఆర్.జగదీశ్వర్, మదన్ మోహన్ మ్యాన్షన్ లు అన్నారు.ఈ మేరకు వారు మాట్లాడుతూ...మురుగు నీటి సమస్య తీవ్రంగా ఉందని,దీంతో పాదచారులు నడవలేని పరిస్థితులు నెలకొన్నాయన్నారు.నీరు దిగువకు పారుతూ రోడ్ క్రింది వరకు దుర్గంధం వెదజల్లుతుంది.దీనికి తోడు దోమలు వృద్ధి చెంది గాంధీనగర్ చుట్టూ ఉన్న అపార్ట్మెంట్ వాసులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు.ఎన్నో సార్లు రాజేంద్రనగర్ మున్సిపల్,జీహెచ్ ఎంసీ యాప్ ద్వారా ఫిర్యాదు చేసినా ఇంతవరకు చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

# రాజేంద్రనగర్ రాంబాగ్ దుర్గామాత ఆలయంలో చండీ హెూమం.





**రాజేంద్రనగర్,అక్టోబర్ 11** చండీ మాత ఓ ప్రచండ శక్తి అని గంగిడి నీరజ పుల్లారెడ్డి,కోలన్ జైపాల్ రెడ్డి దంపతులు అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని రాంబాగ్ దుర్గామాత ఆలయంలో చండీ హెూమంను వారు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సృష్టి జరగడానికి,అది వృద్ధి చెందడానికి,తిరిగి లయం కావడానికి అవసరమైన శక్తి అంతా చండీ మాతలోనే ఉందని వ్యాఖ్యానించారు.ఆ చండీమాతే ఆదిశక్తి, పరాశక్తి,జ్ఞానశక్తి ఇచ్ఛాశక్తి, క్రియాశక్తి,కుండలినీ శక్తి అని,అందుకే ఆమెకు అంత ప్రాధాన్యం ఇస్తామని వివరించారు.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# నవరాత్రి ఉత్సవాలు సంతోషకరం..




**అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్,అక్టోబర్11** నవరాత్రి పూజలు అందు కుంటున్న అమ్మవారి కృప రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలపై ఎల్లవెళ్లాల ఉండాలని ఆ దుర్గామాతను కోరుకు న్నట్లు స్థానిక శాసన సభ్యుడు టి.ప్రకాష్ గౌడ్ తెలిపారు.తన నియోజకవర్గం ప్రజల్లో భక్తిభావాలు అధికమని, ఉత్సవాలు, పర్వదిన వేడుకలు శాస్త్రోక్తంగా జరుపుకోవడం చాలా ఆనందం కలిగిస్తుదన్నారు. శుక్రవారం మధుబన్ కాలనీ, మార్కడేయనగర్, లక్ష్మీగూడ,కాటేదాన్, మైలార్ దేవులపల్లి, దుర్గానగర్,రాజీవ్ గృహకల్ప తదితర ప్రాంతాల్లో నెలకొల్పిన మండపాల్లో పూజలందుకుంటున్న అమ్మవారిని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా మార్కండేయనగర్ బస్తీ వాసులు నవరాత్రి ఉత్సవాలను భక్తి,శ్రద్ధలతో యువత దీక్ష బూని నిర్వహిస్తుండ డం ఆ తల్లి కృపకుపాత్రులను తప్పక చేస్తుందన్నారు.అందరు కలసి మెలసి పూజా కార్యక్రమాలు చేప్పడం వల్ల ఇక్కడి వస్తే భక్తితో కూడిన వాతావరణం ఎప్పుడూ సంతోషాలను పంచుతుందని గుర్తు చేశారు. అనంతరం ఉత్సవ కమిటీ,బస్తీ పెద్దలతో కలసి కొద్ది సేపు కూర్చుని ఎమ్మెల్యే చర్చించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు టి.ప్రేమ్ గౌడ్,బస్తీ కమిటీ అధ్యక్షుడు విడెం రమేష్,దేవాలయ కమిటీ అధ్యక్షుడు గద్దె కృష్ణ,కమిటీ మాజీ అధ్యక్షులు ఏర్వ సత్యనారాయణ,పగిడిమర్రి సూర్య నారాయణ, ఉపాధ్యక్షుడు తిరుగరి గోపాల్,ప్రతినిధులు శిరం దాసు నరేందర్,తిరుగరి లక్ష్మణ్,నవోదయ యూత్ అధ్యక్షుడు కోట పవన్,ఉత్సవ కమిటీఅధ్యక్షుడు నవీన్, ప్రతినిధులు మల్లేష్,శివ,సాయి,కళ్లెం లక్ష్మారెడ్డి,బోనకుర్తి రాము, శ్రీనివాస్ రెడ్డి,గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలకు విజయ దశమి శుభాకాంక్షలు



**దుర్గామాత ఆశీర్వాదంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి..**

**బిజెపి సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి**

**రాజేంద్రనగర్,అక్టోబర్ 11** రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలకు బిజెపి సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు.శుక్రవారం విజయదశమి సందర్భంగా శీలం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ...చెడుపై మంచి సాధించిన విజయానికి ఈ విజయదశమి జరుపుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్కరు దుర్గామాత అమ్మవారి ఆశీర్వాదంతో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో,సిరిసంపదలతో ఈ సంవత్సరం ప్రారంభించే అన్ని పనుల్లో విజయం సాధించాలని కోరుకున్నారు.దసరా పర్వదినాన శుభసూచకంగా పాలపిట్టను దర్శించి,జమ్మి వృక్షానికి పూజ చేసి,జమ్మి ఆకును బంగారంగా భావించి పెద్దలకు సమర్పించుకొని ఆశీర్వాదం తీసుకోవడం తెలంగాణలో గొప్ప సంస్కృతి సంప్రదాయానికి నిదర్శమని శీలం తిరుపతిరెడ్డి కొనియాడారు.ప్రతి ఒక్కరూ పెద్దల ఆశీర్వాదం తీసుకుని భవిష్యత్తులో విజయం సాధించే దిశగా అడుగులు వేయాలని ఆకాంక్షించారు.విజయదశమి స్ఫూర్తితో మీరు చేసే మంచి పనులన్నింటిలో విజయం కలగాలని ఆశిస్తున్నానని తిరుపతి రెడ్డి పేర్కొన్నారు.మీకు,మీ కుటుంబ సభ్యులకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య...

**కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి**



**కామారెడ్డి,అక్టోబర్ 11(సూర్యరేఖ)** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య అని కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు.శుక్రవారం కామారెడ్డి మండల్ ఇస్రోజివాడి గ్రామంలో స్థానిక కురుమ సంఘం ఏర్పాటు చేసిన దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణలో పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...దొడ్డి కొమరయ్యను ఆదర్శంగా తీసుకోవాలని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఆయన ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు.అలాంటి మహనీయుని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రమణారెడ్డి అన్నారు.ఈ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో కురుమ సంఘం సభ్యులు,భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు,బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## యాచారం మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు..

**బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్**



**ఇబ్రహీంపట్నం,అక్టోబర్ 11(సూర్యరేఖ)** లోక కంఠుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు చెడుపై మంచి,దుష్ట శక్తులపై దైవ శక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగే విజయదశమి అని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్ అన్నారు. ముందుగా యాచారం మండల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ సాంస్కృతిక జీవనవిధానంలో దసరాకు ప్రత్యేక స్థానం ఉందని అన్నారు.మండల ప్రజలకు నిత్య విజయాలు కలగాలని ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా.. హిందువులు జరుపుకునే అతి ముఖ్యమైన పంగల్లో దసరా ఒకటి.. తెలుగు ప్రజలకు దసరా అతిపెద్ద పండగని,ఇప్పటికే రెండు రాష్ట్రాల్లో దసరా పండగ సందడి మొదలైందని.విజయదశమి రోజున అంతా ఒక్కచోట చేరి ఆనందంగా గడుపుతుంటారని తెలిపారు.

